# Andhra Jyothi

Page: City | P.N. 11 | **Hyderabad** | **16-Dec-18**


## మలి వయస్సుకు సాంకేతిక సహకారం

### ▸▸ హైటెక్స్‌లో ఉన్ముక్త్ ఫెస్టివల్



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ కె.ఆర్ గంగాధరన్

**మాదాపూర్, డిసెంబర్15(ఆంధ్రజ్యోతి):** మలి వయస్సులో శరీరం సహకరించక బాధపడే వృద్ధులకు టెక్నాలజీ సహకారంతో చేయూనందించే ఉద్దేశంతో హైటెక్స్‌లో శనివారం ఉన్ముక్త్ ఫెస్టివల్ నిర్వహించారు. హెరిటేజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.ఆర్ గంగాధరన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. వృద్ధులు తమ పనులను తామే చేసుకొని ఉల్లాసంగా గడిపేలా వివిధ రకాల ఉత్పత్తులు, గేమ్ షోలను ఏర్పాటుచేశారు. మానసికంగా, ఆరోగ్యపరంగా ఒత్తిడికి గురికాకుండా వారిలో ఉత్సాహాన్ని నింపేందుకు అవసరమైన వీల్‌చైర్లు, బ్యాటరీతో నడిచే మొబిలిటీ స్కూటర్లు, అంధత్వంతో బాధపడుతున్న వారి కోసం నీల్ కట్టర్స్‌ను పలు ప్రముఖ కంపెనీలు ప్రదర్శనకు ఉంచాయి. టెక్నాలజీపై అవగాహన కల్పించేందుకు ఎంపవర్ పేరుతో సరికొత్త యాప్‌ను రూపొందించారు. నడి వయస్సులో ఉన్న వారి కోసం ప్రత్యేకంగా తయారు చేసిన జిమ్ సామగ్రిని ప్రదర్శనకు ఉంచారు.